# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 12 ఏప్రిల్ ,2024,పేజీలు 08


## రైతులు నీటిని సద్వినియోగం చేసుకోండి: శ్రీహరి రావు

**నిర్మల్ ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్**



సరస్వతి కెనాల్, సదర్మట్ ఆయకట్టు రైతుల కోసం ప్రత్యేకంగా విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని సరస్వతి కెనాల్, సదర్ మాట్ ఆయకట్టు రైతుల యాసంగి పంటలు నీరు లేక ఎండిపోవడాన్ని తాను గమనించి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పలువురికి వివరించి నీటి విడుదలకు కృషిచేశానని తెలిపారు. సరస్వతి కెనాల్, సదర్ మాట్ ఆయకట్టు రైతుల కోసం ప్రత్యేకంగా విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు తెలిపారు.జిల్లా డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని సరస్వతి కెనాల్ మరియు సదర్ మార్ట్ ఆయకట్టు రైతుల యాసంగి పంటలు నీరు లేక ఎండిపోవడాన్ని తాను గమనించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని,నీటిపారుదల శాఖ చీఫ్ సెక్రటరీ రాహుల్ బొజ్జని ప్రత్యేకంగా కలిసి సదరు రైతుల పరిస్థితిని తెలియజేసి నీటిని విడుదల చేయాల్సిందిగా కోరినట్లు, దానికి స్పందించిన మంత్రివెంటనే నీటిని విడుదల చేశారని, తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు. రైతులకు నీటిని విడుదల చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఏమీ లేదని, అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నీటిని విడుదల చేసినట్లుగా చెప్పుకుంటున్నారని, రాజకీయంగా ఇంతకంటే దిగజారుడుతనం మరొకటి లేదని అన్నారు

## కాకా వెంకటస్వామి కుటుంబంపై రఘునాథ్ విమర్శలు మానుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు సొత్కు సుదర్శన్**

**మందమర్రి టౌన్, 11ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

దివంగత నేత కాకా వెంకటస్వామి కుటుంబంపై మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ చేస్తున్న విమర్శలు



మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సొత్కు సుదర్శన్ హితవు పలికారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేక్ కుటుంబం ప్రజలకు ఏం చేసిందని రఘునాథ్ ప్రశ్నించడం అతని అజ్ఞానానికి నిదర్శనమని, వివేక్ చేసిన అభివృద్ధి పనులపై రఘునాథ్ కు అవగాహన లేకపోవడం విడ్డూరమని విరుచుకుపడ్డారు. కాకా కుటుంబం గత 70 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తున్నప్పుడు ఆ సేవలన్నీ చూడడానికి రఘునాథ్ ఈ ప్రాంతంలోనే లేడు కాబట్టి అలా మాట్లాడుతున్నాడని తెలిపారు. గత 7,8 సంవత్సరాల నుంచి రాజకీయాల కోసం మంచిర్యాలకు వచ్చి, తెలిసి తెలియని మాటలు మాట్లాడడం సరికాదని సూచించారు. కాకా వెంకటస్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు అసెంబ్లీ స్థానాల్లో పదివేలకు పైగా బోర్వెల్ వేపించడం జరిగిందని, చెక్ డ్యాములు నిర్మించారని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు గదులు సరిపోకపోతే అదనపు గదులు నిర్మించి, వారు కూర్చోవడానికి వేలాది బెంచీలు అందించారని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇంటికి ఒక కుట్టు మిషన్ చొప్పున దాదాపు 2500 కుట్టు మిషన్లు మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో రెండు నియోజకవర్గాలలోని మందమర్రి లో 6 ట్యాంకర్లు, బెల్లంపల్లిలో 4, కాసీపేటలో 2, రామకృష్ణాపూర్ లో 3 ట్యాంకర్లు పెట్టి ప్రజలకు నీటీ సరఫరా చేయడమే గాక అనేక కుటుంబాలకు వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు అందించారని తెలిపారు. వెంకటస్వామి తనయుడు గడ్డం వినోద్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వర్షాలు పడి వరిపంట నష్టపోతే రైతులకు 1000 కోట్ల రూపాయల నిధులు తెప్పించి, రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కాకా వెంకటస్వామి నాయకత్వంలో వారి తనయులు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి జైపూర్ లో 1200 మెగావాట్ల పవర్ ప్లాంట్ పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. ఓడిమి భయంతో రఘునాథ్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని, ఇప్పటికైనా కాకా కుటుంబం గూర్చి అనవసరమైన వాక్యలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి అఫీస్, నాయకులు ఆలం శంకర్, ఆకుదారి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, కదలి(గుడ్ల) శ్రీనివాస్ రావు, సొతుకు ఉదయ్, జమాల్పురి నర్సోజీ, తాడగొని కనకయ్య, మాయ లింగయ్య, ముద్రకోల కొమురయ్య, బందారి శివ, ఎల్లాకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మానవులంతా స్నేహభావంతో మెలగాలి

**- జిల్లాలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ పండుగ వేడుకలు**

**- సామూహిక ప్రార్థనలతో కిటకిటలాడిన ఈద్గా మైదానాలు**

**అదిలాబాద్ ,ఎప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్.**

సమాజంలో మానవులంతా,స్నేహభావంతో మెలగాలని ముస్లిం మత గురువులు,రంజాన్ పండుగ సందర్భంగా పిలుపునిచ్చారు.ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతి ముఖ్యమైన ఈద్ ఉల్ ఫితర్ పండుగను గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల,గ్రామాల్లో ముస్లింలు,భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రత్యేక ప్రార్థనల కోసం గ్రామ శివారల్లో ఉన్న ఈద్గా మైదానాలు కిటకిటలాడాయి.చిన్న పెద్ద తేడా లేకుండా సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టి సందర్భంగా ప్రతి ఒక్కరు భక్తి,దాన ధర్మాల, తోపాటు ఒకరిపై మరొకరు ప్రేమ ఆప్యాయత,స్నేహ భావంతో మెలిగారో, అదేవిధంగా సంవత్సరం పాటు కూడా ఇతరులతో కలిసిమెలిసి,జీవితాన్ని గడపాలని హిత బోధ చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖ నాయకులు అధికారులు, ముస్లింలకు ఈద్-ఉల్-ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్పీ గౌస్ ఆలం,తో పాటు బి ఆర్ ఎస్ నేత జోగు రామన్న,బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అత్రం సక్కుపలువురు నేతలు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**నేరడిగొండలో భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగ వేడుకలు.**

ఈద్ ఉల్ ఫితర్ పండుగను పుర్కరించుకుని నేరడిగొండ మండలకేంద్రం తోపాటు మండలంలోని వడూర్,వాంకిడి,గ్రామాల్లో గురువారం ముస్లింలు,పండుగను,భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.నూతన వస్త్రాలు ధరించి ఈద్గా మైదానాలకు వెళ్లి సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం,చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## దేవాపూర్ రియల్ గ్రామాలలో కవాతు



**తలమడుగు,ఎప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్.**

ఎన్నికల నిబంధనలు తప్పితే కఠిన చర్యలు తప్పవని సీఐ ధనశ్రీ అన్నారు.పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తలమడుగు మండలంలోని దేవాపూర్, రుయ్యడి గ్రామాలలో గురువారం తలమడుగు పోలీస్ మరియు సిఆర్పిఎఫ్ బలగాలతో కలిసి గ్రామ వీధులలో కవాతు నిర్వహించడం జరిగింది.చట్టలపై వాటి శిక్షలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎవరైనా కావచ్చు చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.

## అందరికీ విద్య అధ్యుడు జ్యోతిబా పూలే

**తలమడుగు,ఎప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలో జ్యోతిబా పూలే 197 జయంతి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం 2005 మండల అధ్యక్షుడు సామాజిక కార్యకర్త ప్రేమేందర్ మాట్లాడుతూ సామాజిక న్యాయ కుల మత తారతమ్యాలు లేని సమాజ స్థాపనే పూలే ఆశయం గా కొనసాగారు సమ సమాజ స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఈ దేశం లో అందరికీ లింగ కుల బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ చదువు అవసరము దాని ద్వారానే మనిషి పరిపక్వత చెందగలాడు అని ఎన్ని అడ్డంకులు వచ్చినా తన కష్టాలని లెక్కచెయ్యకుండా పాఠశాలలు కట్టించి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించారు.ఈ సమాజం గుర్తుంచుకోగల మహనీయుడు ఈ దేశం లో గల ప్రజలందరూ ఆరాధించాల్సిన వ్యక్తి జ్యోతిబా పూలే.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పూలే జయంతి అధికారికంగా నిర్వహించాలని అదే విధంగా పూలే జీవితాన్ని పాఠ్యాంశం చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో సంజీవ్ గంగన్న శివ ఉపేందర్ పాల్గొన్నారు

## పట్టణంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ముస్లింల పండగ అయినా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణం లోని పలు మసీద్ ల లో ముస్లింలు ప్రార్ధనలు చేసి ఒకరిఒకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు పట్టణం లోని మసీద్ లో ప్రార్ధన లో పాలుగొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం లకు ప్రత్యేక పండుగ అని నెల మొత్తం ఎంతో పవిత్రంగా రోజా (ఉపవాసం )ఉంటూ కనీసం మంచి నీరు కూడా తాగకుండా సాయంకాలం వరకు ఎంతో కఠినంగా ఉంటారని అన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ మాట్లాడుతూ ముస్లిం సోదరాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లిలో రంజాన్ పర్వదినాన సాయి భోజన్

**- అన్నార్తులు, అనాథలు, యాచకులకు భోజనం పంపిణీ**

**- ట్రస్టు సేవా కార్యక్రమాల్లో వెల్లివిరుస్తున్న మతసామరస్యం**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల సహకారంతో గురువారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, పేదవారికి, అన్నార్తులకు మధ్యాహ్నం భోజనం అందజేశారు.

### వెల్లివిరిసిన మతసామరస్యం

బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో మతసామరస్యం వెల్లివిరుస్తోంది. "సబ్కా మాలిక్ ఏక్ హై" అన్న నినాదాన్ని అనువణువునా ఆకళింపు చేసుకున్న ఈ ట్రస్ట్ అన్ని వర్గాల అన్నార్తుల, అభాగ్యుల, నిర్భాగ్యుల ఆకలి తీర్చేలా అనునిత్యం కృషి చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రపంచ శాంతిని బోధించిన.. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకుంటున్న.. రంజాన్ పవిత్ర మాస ముగింపును పురస్కరించుకొని అన్నదానం చేయడం ఆనందంగా ఉందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పేర్కొన్నారు.



## మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జైనూర్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**

కార్యకర్తలే పార్టీకు మూల స్తంభాలు జైనూర్ మండల పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశంలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ జైనూర్ మండల కేంద్రంలో జరిగిన జైనూర్ మండల బూత్ కమిటీల సమావేశానికి హాజరయిన బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ కార్యకర్తలే పార్టీకు మూల స్తంభాలని అన్నారు..బీజేపీ పార్టీ పట్ల,పార్టీ సిద్ధాంతాల పట్ల, బీజేపి నాయకత్వం పట్ల పార్టీకు మూల స్థంభాల్లాంటి కార్యకర్తలు నిబద్ధతతో,నిస్వార్ధంగా పనిచయడం వల్లే దేశంలో గత పది సంవత్సరాలుగా బీజేపీ పార్టీ అధికారంలో ఉందని, మళ్లీ మూల స్థంభాల్లాంటి కార్యకర్తల కృషి తోనే 400 కు పైగా సీట్లతో బీజేపీ పార్టీ అధికారంలో రానుందని తెలిపారు.దేశంలో 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పరిపాలన తక్కువ కుంభకోణాలు ఎక్కువ జరిగాయని కాని గత 10 సంవత్సరాల బీజేపీ పరిపాలనలో ఒక్క కుంభకోణం కూడ లేని పారదర్శకతతో కూడిన పరిపాలన కొనసాగిందని తెలిపారు..బీజేపీ పార్టీ ఎంత స్వచ్ఛమైనదో తన రాజకీయ జీవితం సైతం అంతే స్వచ్ఛమైనదని అన్నారు.గెలిచినంతరం గుడిహత్నూర్ నుండి ఆసిఫాబాద్ వరకు గల రహదారిని జాతీయ రహదారి మార్చేందుకు కృషి చేస్తానని, పోడు భూములకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.కార్యక్రమంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు వర్పించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీనవర్గాల కోసం మహత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట్నాక్ విజయ్, పార్లమెంట్ కో కన్వీనర్ మయూర్ చంద్ర, మండల అధ్యక్షులు,ఆయా పదాధికారులు ,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి రైతుల కృతజ్ఞతలు

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్**

సరస్వతి కెనాల్ ద్వారా గత కొద్ది రోజుల నుండి నీరు రాక చేతికి వచ్చిన పంటలు ఎండి పోవడంతో రైతులు ఆవేదన పొందారు. వెంటనే ఈ సమస్యను అన్నదాతలు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడంతో వెంటనే ఆయన స్పందించి నీటిపారుదల అధికారులతో సమస్యను వివరించి ఎట్టకేలకు శ్రీరాంసాగర్ జలాశయం నుంచి సరస్వతి కెనాల్ ద్వారా గురువారం పంటలకు సాగునీరు విడుదల చేయించారు. నీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ జే పి నాయకులు అడ్వాల రమేష్, సరికెల గంగన్న,రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను విద్యతోనే సాధించవచ్చు .....మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాదు టౌన్,ఏప్రిల్11,సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను విద్యతోనే సాధించవచ్చని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. నేడు ఆయన197 జన్మదినం సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి స్థానిక ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కుల వివక్షకు వ్యతిరేకంగా నవ సమాజం కోసం పోరాడి,,కుల వృత్తులకు సామాజిక ఆర్థిక గౌరవాన్ని పెంపొందించేలా 'సత్యశోధక్ సమాజ్' వంటి అనేక కార్యక్రమాలను ఆయన చేపట్టారన్నారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

**- విద్యార్థి నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,చేరాల వంశీ**



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ లో మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి),జాతీయ విద్యార్థి సమేక్య జెవిఎస్లు మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్,జాతీయ విద్యార్థి సమేక్య జెవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అంటరానితనం,అణచివేత,సామాజిక రుగ్మతలపై పోరుసల్పిన తొలినాటి యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. సామాజిక ప్రజాస్వామ్యం అనే నినాదాన్ని ఎలుగెత్తి చాటి అటువంటి ప్రజాస్వామ్యం కోసం కలలుగన్న గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహానుభావుడి సేవా నిరతి,అణగారిన వర్గాల పట్ల ఆయనకున్న అవాజ్యమైన ప్రేమాభిమానాలను మననం చేసుకుంటూ ఆ మార్గదర్శికి ప్రణామాలు అర్పిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దం కాలం నాడు ఆచార వ్యవహారాలు,కుల వ్యవస్థతో కూడిన ఛాందస భావాలు తీవ్రంగా ఉండేవని, అటువంటి పరిస్థితులలో కాలానికి, సమాజానికి ఎదురెళ్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ,సమానత్వం,ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికి శ్రమించిన గొప్ప సంస్కర్త అని,వితంతువుల బిడ్డలు అనాథలు కాకూడదని నమ్మి వారికి అండగా నిలబడిన నిస్వార్ధ సేవకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్తీక్,శామ్, ప్రకాష్, మధుకర్, రాజు కుమార్, అర్జున్, నగేష్, శ్రీకాంత్,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినాన ఈద్ ప్రార్ధనలు జరుపుకున్న ముస్లిం సోదరులు

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్**

లక్ష్మణ చాంద మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం రోజున పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలవంక తో ప్రారంభమైన రంజాన్ పండుగ మళ్లీ నెలవంకతో రంజాన్ పండుగ ముగుస్తుంది. రంజాన్ పండుగకు నెల ముందు నుంచి ముస్లిం సోదరులు అల్లాహ్ పైన భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి ఆ సమయంలో ఎన్నో దానధర్మాలు చేపడతారు. ఈద్-ఉల్-ఫితర్ ఉపవాస దీక్షలు ముగించి రంజాన్ పండుగను జరుపుకుంటారు. రంజాన్ పండుగ రోజు ముస్లిం సోదరులు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు కౌగిలించుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మసీదుల దగ్గర బందోబస్తు నిర్వహించారు.



# పండుగ పూట పులకరించిన పేదోడి గుండె

**- కూలి ఇంట్లో భోజనం చేసి సమస్యలు తెలుసుకొన్న ఎమ్మెల్యే - ఎంఎల్ఏ రాకతో ఆనందంలో మునిగిపోయిన ముస్లిం వాడ**



**ఖానాపూర్ / ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ రంజాన్ పండుగ రోజు ఆకస్మికంగా పేదోళ్ల వాడలో అడుగు పెట్టారు. కూలి చేసుకొని కాలం వెళ్ళ దీసే ముస్లిం కూలి గడప తట్టారు. కలలో కూడ ఊహించని విధంగా ఎమ్మెల్యే తమ వాకిట్లో ప్రత్యక్ష మవ్వడంతో పండగ పూట పేదోడి గుండె పులకరించిపోయింది. కూలి నాలి చేసుకొని మనుగడ సాగిస్తున్న ముస్లిం వాడ ఎమ్మెల్యే ను చూసి చిందులేసింది. ఈ అపురూప ఘటన గురువారం ఉట్నూర్ లో చోటు చేసుకొంది. నెల రోజుల ఉపవాసాల తరువాత గురువారం ముస్లింలు ఈదుల్ ఫితర్ పండుగ జరుపుకొన్నారు. ధనిక పేద తేడాలేకుండా ముస్లింలందరు తమ స్థాయిలో రుచికరమైన మైన వంటలు చేసుకొని పండుగ చేసుకొంటారు. అయితే ఆర్ధిక స్థోమత లేని పేదోళ్లు పండగ ఎలా జరుపుకొంటారో ప్రత్యేకంగా చూడాలని వారి వారి బాధలు వినాలానే ఆలోచన వచ్చిన వెంటనే ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఉట్నూర్ పట్టణంలోని మోమిన్ పుర పరిధిలో కడు పేదరికంలో ఉన్న ముస్లిం వాడకు వెళ్లారు. కడుపేరికంలో ఉన్న అల్లా బకక్ష్ అనే కూలి ఇంటికి వెళ్లారు.ఆకస్మికంగా ఎలాంటి సమాచారం లేకుండా తమ వాకిట్లో అడుగు పెట్టిన ఎమ్మెల్యే ను చూసి పేద కుటుంబం పులకరించిపోయింది. ఎలాంటి సౌకర్యాలు లేని ఇంట్లో ఎమ్మెల్యేకు సకల మర్యాదలు చేసారు. ఇంటిల్లి పాదితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేసారు. పాయసం తిన్నారు. వారి సమస్యలు విన్నారు. రెండు గదులున్న ఇంట్లో ఐదు కుటుంబాలు నివసిస్తున్నాయని అల్లా బకక్ష్ ఎమ్మెల్యే కు తెలిపారు. తనకు పెన్షన్ రావడం లేదన్నారు. తాను ఉన్నానని ఎమ్మెల్యే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇంటి భూమితో పాటు ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్ మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.పేదోడి ఇంటికి ఎమ్మెల్యే వచ్చారని తెలిసి వాడ వాడంతా కదిలి వచ్చింది. వారి మొహల్లో కొత్త ఆనందం వెల్లివిరిసింది. చిన్నా పెద్ద అందరు కలిసి ఎమ్మెల్యే



తో కలిసి ఫోటోలు దిగారు. తమ జీవితానికి సరిపడే ఆనందం దొరికినట్టు సంబర పడ్డారు. వాడలో ప్రతి ఒక్కరిని కలిసి ఎమ్మెల్యే ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.గతలో పండుగలు, పబ్బాల సమయంలో ఎమ్మెల్యేలు తమకు కావలసిన వారి ఇంటికి మాత్రమే వెళ్లే వారు. అందుకు భిన్నంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పేద కూలి ఇంటికి వెళ్లి వారి ఆనందంలో భాగ స్వామి కావడం,కనీసం మినరల్ వాటర్ కూడ దొరకని ఆ కుటుంబం ఇంట్లో భోజనం చేయడం చర్చనియంశం అయింది. పేదరికం స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన వెడ్మ భోజ్జు పటేల్ పేదల సంక్షేమం కోసం పరితపించడం హర్షనియమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**- ప్రముఖుల శుభాకాంక్షలు**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శు




భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఖానాపూర్ సిఐ సైద రావ్, ఎస్సై లింబాద్రి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, షబ్బీర్ పాషా, నిమ్మల రమేష్ , కిషోర్ నాయక్, జాన్నారపు శంకర్,గంగ నర్సయ్య, నెరెళ్ళ సత్యనారాయణ, ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయం వద్ద బోరు మోటర్కు మరమత్తులు



**ఖానాపూర్,11ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ పట్టణం శాంతి నగర్ కాలనీలోని శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయంలో మూడు రోజులుగా బోరు మోటర్ పాడైపోయి త్రాగునీరు లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని వైస్ చైర్మన్ కావలి సంతోష్ మరియు భక్తులు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కి విషయం తెలియజేసారు. వెంటనే స్పందించిన చైర్మన్ బోరు మోటరుకు మున్సిపాలిటీ వాటర్ సప్లై సిబ్బంది చేత మరమత్తులు చేయించి, త్రాగునీటిని అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సిరిగరపు లింగన్న , తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరోనాటికల్ ఇంజనీర్ జాడి అన్నాజీ హాజరయ్యారు ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి వెలిగించి బుధవందన చేయడం జరిగింది అనంతరం జ్యోతిరావు పూలేను ఉద్దేశించి జై భీమ్ సేన అధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని చెప్పడం జరిగింది లుంబిని దీక్ష భూమి అధ్యక్షుడు ముంజం మనోహర్ మాట్లాడుతూ సామాజిక ఆశయాల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పులేని గురువుగా భావించారని చెప్పడం జరిగింది జై బీం సేన గౌరవాధ్యక్షులు జాడి అశోక్ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం సుధాకర్ ప్రధాన కార్యదర్శి చునార్కర్ దీపక్ సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు జాడి కృష్ణాజి, చంద్రి పెంటయ్య, జై భీమ్ సేన ఉపాధ్యక్షులు జాడి ప్రమోద్, కోశాధికారి దుర్గం అనిల్, కమిటీ సభ్యులు జాడి రవిదాస్, జాడి శ్రీకాంత్, కాట్కార్ భీమ్రావు, కాట్కార్ ప్రకాష్, ఉపాధ్యాయులు చునార్కార్ చైతన్యకుమార్, హేమంత్ షిండే,వినెస్, ఉషన్న బౌద్ధ బాంధవులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బ్యాపు పూలే సేవలు మరువలేనివి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ బడుగు , బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దినజన బాంధవుడు జ్యోతి రావ్ పూలే అని అన్నారు. సంఘం కోసం సమాజం కోసం పనిచేసిన శాశ్వతమైన ఖ్యాతిని సాధించుకున్న గొప్ప మహా మనిషి జ్యోతి బాపులె అని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట, రాజుర సత్యం, కావాలి సంతోష్, జన్నరపు శంకర్, నిమ్మల రమేష్,అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**పెంచికల్పేట్,11ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్ :**
పెంచికల్పేట్ మండలంలోని గురువారం ముస్లీమ్ సోదరులందరు కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకను జరుపుకున్నారు ఈ మాసం ను ముస్లిం సోదరులు పవిత్ర మసంగా భావించి రోజా ఉంటారు ఉపవాస దీక్ష ముగించుటను ఇఫ్తార్ లేదా పితూర్ అంటారు అందుకే రంజాన్ పండుగను ఈద్ ఉల్ ఫితర్ అంటారు మండలం లోని చిన్న పెద్ద కుల మతాలకు అతీతంగా హలయ్ భళాయి చేసుకుంటూ జరుపుకున్నారు.



## పంట ఎండి. గుండె మండి. రోడ్డెక్కిన రైతన్న

### - ఎండి పోతున్న వరి నార్లు, - రైతులకి తప్పని తిప్పలు
### - సాగునీటి సమస్య పరిష్కరించాలని రైతుల ధర్నా



**కడెం,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామ రైతుల పంట పొలాలకు సదర్మాట్ ఆనకట్ట ద్వార సాగునీరు విడుదల చేయాలని కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై రైతులు ధర్నా,రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి సదర్మట్ కాలువకు సాగునీరు నిలిపివేయడంతో తమ పొలాలు చేతికొచ్చే సమయంలో పొలాల్లో భూమి పగుళ్లు తేలి పొలాలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. వెంటనే సదర్మాట్ నుండి సాగునీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని సర్దు చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

### రైతులకి న్యాయం జరిగే వరకు పోరాడుతాం
### - వైస్ ఎంపిపి కట్ట శ్యామ్

రైతు ప్రభుత్వం అని చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను వెంటాడి వేటాడుతుంది. గతంలో ఏ చెరువులో చూసిన నీరు వుండేది కానీ నేడు ఆ పరిస్థితి లేదు. చెరువులను ఎలా ఉపయోగించుకోవాలో కూడా ప్రభుత్వ అధికారులకు తెలియట్లేదు. నీటి సమస్యను పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తాం. అధికారులు, నాయకులు వెంటనే స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలి.

### నష్ట పోయిన రైతులకి నష్ట పరిహారం అందించాలి
### - శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, లింగాపూర

పాలకులు రైతులను మోసం చేయకుండా పంట నష్టపోయిన వారికి ఎకరాకు 20 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి లేదా వచ్చే 15 రోజుల పాటు నీటి నీ విడుదల చేసిన కూడా రైతులకి పంట చేతికి వస్తుంది. రెండు లేదా మూడు రోజుల్లో వెంటనే నీటిని విడుదల చేయాలి.

### సాగు నీరును వెంటనే విడుదల చేయాలి
### - రెంటం రాజేశ్వర్, యువ రైతు, లింగాపూర్

సదర్మాట్ చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని అందించాలి. గతంలో రాజకీయ లబ్ది కోసం మాత్రమే నీటిని విడుదల చేశారని ఇప్పుడు ఎందుకు చేయడం లేదు. ఇప్పటికైనా సాగు నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం.

### రైతులు ఆందోళన చెందవద్దు
### - ఎంఎల్ఏ బొజ్జు పటేల్

సాగునీటి విషయంలో కడెం సదర్ మార్ట్ ఆయకట్టు రైతులు ఆందోళన చెందవద్దు. కడెం , సదార్మాట్ ఆయకట్టు పరిధిలో వేసిన పంటల కోసం సాగునీటిని విడుదల చేయడానికి అధికారులను కలిసాము .ఇదే అంశంపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ ,సీతక్క, నేను, శ్రీహరి రావ్ లము కలిసాము. నీటి విడుదలపై ఆదేశాలు వచ్చాయని రైతులు ఆందోళన చెందవద్దు. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.



## ఘనంగా రంజాన్ వేడుకలు



**కడెం,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మండలంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కడెం,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని చిట్యాల్ గ్రామ గోదావరి నుండి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వి, ప్రభుత్వ ఆదాయం నకు నష్టం కల్గిస్తూ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ని బెల్లల్ గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు కడెం ఎస్ఐ యం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. అట్టి ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్క

**ముధోల్ 11ఏప్రిల్.సూర్య మేజర్ న్యూస్**
కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్క గురువారం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ వార్డు వార్డు సభ్యులైన అజీజ్, ఖలీద్ పటేల్, అనీస్,గృహానికి వచ్చి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను చేపట్టి చివరి రోజు పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరు సోదరి సోదరుమణులు జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎంపీ అభ్యర్థి అయిన తనను సైతం ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. అందరి ఆశీర్వాదమే తనకు వెంట ఉందని గుర్తించిన కాంగ్రెస్ తనకు టికెట్ కేటాయించి బరిలో నిలిచిందని అందుకు అందరి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ముధోల్ కాంగ్రెస్ నాయకులు కిషన్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు అట్లల్ దేవిదాస్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం. ఏ లతీఫ్, ప్రేంనాథ్ రెడ్డి, వెంకటేష్, వాహజ్, జమీల్, ఇబ్బు,దిగంబర్, మహేందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతీబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

### - బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి



**భైంసా ,11ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
మహాత్మా జ్యోతి పూలే 197వ జయంతి ఉత్సవాలను భైంసా పట్టణంలో బీసీ ప్రజా సంఘాల నాయకులు సుంకెట పోశెట్టి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే బడుగు,బలహీన వర్గాల కోసం,మహిళల కోసం కృషి చేశారన్నారు. అంతేకాక మహిళల కోసం తన సతీమని అయిన సావిత్రిబాయి పూలే ను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నియమించి దేశంలోనే చరిత్రను సృష్టించారని కొనియాడారు. అలాగే పూలే ఆశయాలను బహుజనులందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ జిల్లా ఇంచార్జీ సాహెబ్ రావు జంగ్మే,సాయినాథ్ పవార్, సందీప్,దొంగ్రె శరత్,చాకేటి లస్మన్న,తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే



**భైంసా,ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం దేగాం గ్రామంలోని సాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన అఖండ హరినామ సప్తహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన జాన్సన్ నాయక్

**కడెం,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలం పెద్దుర్ తండా గ్రామానికి చెందిన హప్పావత్ నీలా అకాల మరణం చెందగా మరియు అదే గ్రామానికి చెందిన భూక్యా రుక్కమ్మ ఇటీవల మరణించిన విషయాలను తెలుసుకుని గురువారం బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట శ్రీనివాస్ రెడ్డి, గౌరి కర్ రాజు, తోట సుమిత్, రాజేశ్వర్ గౌడ్, ప్రదీప్, కడెం మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడులు



**వాంకిడి, ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలో పాటు ఖమాన, కోమటిగూడ, ఎనోలి. ఖిరిడి గ్రామాల్లో మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలను వివిద సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాలి సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపేందు పూలే దంపతులు చేసిన త్యాగాలు, పోరాటాలను గుర్తు చేశారు. మూఢ నమ్మకాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ప్రతీ ఒక్కరు ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం నాయకులు గుర్నులె నారాయణ, బాబురావు,గుర్నులె మెంగాజీ, మొహర్లె అశోక్, సెండె వాసు, బెండారె కృష్ణ, సుధీకర్, విజయ ఉప్రే, శ్యామ్ రావు దుర్గే, ప్రశాంత్ దుర్గే,తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**బోథ్ ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండల కేంద్రం లో సంఘసంస్కర్త , బహుజనవాది మొదటి తరం విద్యావేత్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జ్యోతిబాపూలే దంపతులకు పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ నాడు భారతదేశం లో విద్య అనేది కొన్ని వర్గాల చేతుల్లో మాత్రమే ఉన్న సమయంలో విద్య వల్లనే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి బడుగు బలహీన వర్గాల కోసం,అదేవిధంగా మహిళల కోసం పూలే దంపతులు ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే ని భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఎంతోమంది మహిళలకు ఆమె ద్వారా విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే అని వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజుల పోతన్న,ఎ.ఎం.సీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ బత్తుల,తేజపూర్ మాజీ సర్పంచ్ ప్రఫుల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు సాయి క్రిష్ణ, కార్యదర్శులు, అమృత్ రావ్, కె.పోతన్న, కొల్లూరి అనిల్, చెట్లపెల్లి అనిల్, సొసైటీ సభ్యులు ముండే శ్రీధర్ రాజేష్, , జ్ఞానేశ్వర్,కాంగ్రెస్ నాయకులు చంటి పసుల, పోతారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

### - సమావేశం నిర్వహణపై ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్:**

కొద్ది రోజులలో జరగబోవు పార్లమెంట్ ఎలక్షన్స్ ను ఉద్దేశించి శుక్రవారం రోజున బెల్లంపల్లి నియోజకవర్గంలో జరగబోవు ముఖ్య కార్యకర్తల సమావేశానికి, రాబోతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క మరియు పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , మంచిర్యాల శాసనసభ్యులు



పెద్దలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్, పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రామారావు, జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ, మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు సురేఖ, బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ తరఫున హృదయపూర్వకంగా స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ, రేపు జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలు మరియు గ్రామ పంచాయతీలు గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని మనస్ఫూర్తిగా బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమాచార నిమిత్తం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్య కార్యకర్తలకు సమాచారం, అందిస్తూన్నాం, ఇదే ఆహ్వానంగా భావించి హాజరవుతారని మా యొక్క విన్నపం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు తెలియజేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమావేశం నిర్వహణ పై ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హాజరైన నాయకులు టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తుంగల మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరామ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ బాయ్, సీనియర్ నాయకురాలు పద్మారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల సంజీవరెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ గౌస్ బాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన మల్లేష్ మరియు నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఏప్రిల్ 11సూర్య మేజర్ న్యూస్**

రంజాన్ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ముస్లిం సోదరులందరికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రోజున పలు మండల కేంద్రంలోని ఉన్న ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం చివరిరోజు 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదినం సందర్భంగా మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థనలు గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ నూతన రాష్ట్రాన్ని సర్వమతాల సమాహారంగా లౌకికవాద సంప్రదాయాలను పాటిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తమ పదేండ్ల పాలనలో నిలబెట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అభినందనలు తెలిపారు. అదే సంప్రదాయం కొనసాగాలని ఆకాంక్షించారు బోథ్ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని దైవాన్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం



**ముథోల్, ఏప్రిల్11,సూర్య, మేజర్ న్యూస్**

విద్యా ప్రదాత, సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని పూలే చౌక్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ముధోల్ మండల పూలే విగ్రహ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు గడ్పాలే బింబిసార్ పూలే దంపతులు చేసిన కృషి చదువు, మహిళల హక్కుల గురించి పాట రూపంలో పాడి వారి సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా శృంగారే గంగాధర్ కవిత్వం రూపంలో పూలే దంపతులను గుర్తు చేశారు. ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో పరోపకారం, దయ, కరుణ, మానవత్వం, కృషి అనే విషయంలో మహాత్మా పూలే అగ్రగణ్యుడని పేర్కొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని అంటే దాని కారణం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన చేసిన త్యాగఫలం అని పూలే సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి విద్య అవసరం అని ఎలుగెత్తి చాటిన మహాత్ముడు పూలే అని అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలిగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయి పూలేని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, యుగపురుషుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు పోతన్న యాదవ్, క్యాషియర్ మంత్రి సాయన్న, విశ్వంబర్ ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, మాజీ సర్పంచ్ వెంకటాపుర్ రాజేందర్, బీఎస్ఐ నిర్మల్ జిల్లా ఆర్గనైజర్ గంగాధర్ శృంగారే, వాగ్మారే నారాయణ, శృంగారే రాహుల్, చాత రాజు దుర్గాప్రసాద్, సునీల్, వందేమాతరం, పున్నం కుమార్, బింబిసార్, జీవన్, అశోక్, ధర్మేందర్, నర్సయ్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

**ముథోల్, ఏప్రిల్11,సూర్య, మేజర్ న్యూస్**

ముధోల్ మండలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి మత గురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లిం సోదరులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదు, పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందు బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సాయి కిరణ్ ఈద్గా, మసీద్ల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.



## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

### - భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

**మందమర్రి టౌన్,11ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్,**

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే (ఈద్-ఉల్-ఫితర్) రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం మందమర్రి పట్టణం, మండలంలో ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెల రోజులపాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలకు బుధవారం నెలవంక కనిపించడంతో ముస్లింల ఉపవాసానికి తెరపడింది. మందమర్రి పట్టణంలోని ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువు (అల్లా) చెప్పిన ఆచార హితవును అవలంబించాలని ప్రతి మనసులోనూ పునాది వేసుకుని, మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను ముస్లిం మత గురువులు ఉపదేశించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా పేద, ధనిక అనే తేడా లేకుండా నూతన వస్త్రాలతో సంప్రదాయ దుస్తులతో ఆనందోత్సాహాలతో కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెబుతూ ప్రేమ ఆప్యాయలతో పలకరించారు. అనంతరం గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టణంలోని ఈద్గాలను సందర్శించి ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరాస్యాన్ని, ఆత్మీయతను,సహృధ్భవాన్ని చాటే అపురూపమైన పండుగ రంజాన్ అని అన్నారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం వచ్చే రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, హిందూ, ముస్లీంలు ఐక్యతతో కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకుంటారన్నారు. అల్లా దయవల్ల ప్రజలందరూ సుఖశాంతులతో కలిసిమెలిసి, ఆనందంగా జీవించేలా చూడాలని భగవంతుని కోరారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ నేపథ్యంలో పోలీసులు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునేందుకు దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా ఆజాం ఆలీ, సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్, ఎండీ అబ్బాస్, అమీన్, మజార్, సలామొద్దీన్, అజారుద్దీన్, పాషా, కబీరుద్దీన్, సర్వర్, చాంద్ పాషా, అజీజూర్ రెహ్మాన్, జావిద్ ఖాన్, ఫక్రుల్ హుదా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలి మల్లేష్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ అర్హత పరీక్ష ఫీజులు తగ్గించాలని ఓయూ జేఏసీ నాయకులు దుర్గం మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే నిరుద్యోగులు హాస్టల్ ఫీజులు, శిక్షణ కార్యక్రమాలు, బుక్స్ కొరకు వేలకు వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. 11062 పోస్టులలో డిఎస్సి నోటిఫికేషన్ భర్తీ కి సిద్ధం అయ్యి నోటిఫికేషన్ విడుదల చేసింది. మరో వైపు టెట్ నిర్వంచాకే డి.ఎస్సీ పెట్టాలని నిరుద్యోగుల డిమాండ్ మేరకు మే నెలలో టెట్, జూలై నెలలో డి.ఎస్సీ నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే టెట్ పరీక్ష ఫీజు ఒక్కో పేపర్ కు 1000 రూపాయలు గా ఫీజు నిర్ణయించడం పై నిరుద్యోగుల అభ్యర్థులకు భారం పడనుందని అన్నారు. పేద విద్యార్థి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని పెంచిన ఫీజులను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో రమేష్, కామ్రే ప్రవీణ్, ఆకుల శంకర్ పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు కృషి చేయాలి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 11. సూర్య మేజర్ న్యూస్.**

మహాత్మ జ్యోతిబాపూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మందమరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్ర తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రధాన కూడలిలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతికి ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమాజంలో జరుగుతున్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మ పూలే అని కొనియాడారు. మహిళల విద్య హక్కు కోసం ఎనలేని కృషి చేసి వారికి విద్యను అందేలా చేసిన మొదటి వ్యక్తి కూడా ఆయనే అని, సతి సగమనం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించి వాటిని అరికట్టేందుకు కృషి చేశాడని, ప్రజల హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డాడని తెలిపారు. అనగారిన కూలాలపై జరుగుతున్న దాడులు వివక్షతపై వ్యతిరేకంగా పోరాటం చేశాడని, మరణించేంతవరకు తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడకుండా ప్రజల కోసమే పనిచేసిన నిస్వార్థ సేవకుడు పూలే అని అట్టి మహనీయునికి ప్రభుత్వాలు భారతరత్న అవార్డు అందజేయాలని కోరారు. అదేవిధంగా కుల జనగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు పోలు శ్రీనివాస్, సొతుకు సుదర్శన్, గాండ్ల సంజీవ్, నర్సోజి, దేవేందర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి బాపులే 197 వ జయంతి

**కౌటాల,ఏప్రిల్ 11. సూర్య మేజర్ న్యూస్.**

మహాత్మా జ్యోతి భాపులే 197వ జయంతి కౌటాల మండలకేంద్రంలో జ్యోతి బాపులె జయంతి మాలి సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత రావ్ మండల కేంద్రంలోనీ పూలే విగ్రహానికి పూల మాల వేసి కేక్ చేసి అనంతరం కౌటాల మండల అధ్యక్షుడు నికోడ్ గంగారాం మాలి సంగం జెండావిస్కరించారు . ఈ సందర్భంగా ఆదే వసంత రావు మాట్లాడుతూ జ్యోతి బాపులే అంటరాని తనం ఉన్న రోజుల బడుగు బలహీన వర్గాలను చైతన్య పరుస్తూ అంటరాని తనాన్ని రూపు మాపాడు ఆరోజులలో భర్త చనిపోతే భార్యని కాటిలో వేసేవారు సతి సహా గమనాన్ని రూపు మాపినాడు భారత రత్న డాక్టర్ బి ఆర్ అబేడ్కర్ కు గురువైనాడు అంతటి మహాను బావుని అడుగు జాడల్లో బడగు బల హీన వర్గాల వారు నడవాలని అన్నారు.మహిళలకు విద్య లేని రోజులలో ఆడవారు ఇంటి గుమ్మం దాటని రోజులలో అతని సతీమణి సావిత్రి బాయి పూలే చేత పాఠశాలలు స్థాపించి మహిళలకు విద్యను నేర్పించిన మహొన్నత అంతటి మహాను భావుని జయంతి,వర్ధంతి నీ , సావిత్రిబాయి పూలే జయంతి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ సెలవు ప్రకటించాలని మాలి సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు డైమండ్ చేశారు ఈ కార్యక్రమానికి సెన్దే నందేవ్ ,ఆదే బాపు రావు, సెండే ముక్తేశ్వర,ఆదే శ్రీనివాస్,వాడై ప్రసాద్,లెండుగురే శంకర్,ఆదే మహేందర్,వడై వెంకటి, మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.



## హిందూ ముస్లిం భాయ్ భాయ్



**మందమర్రి టౌన్,ఏప్రిల్ 11. సూర్య మేజర్ న్యూస్,**

హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని మాటల్లో చెప్పడం కాదు అందుకు ప్రతీకగా చేతల్లో చూపించారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సందర్భంగా, పోలీసు బందోబస్తులో భాగంగా అంజన్న మాల ధారణలో పోలీసు శాఖలో ఓం గార్డ్ గా విదులు నిర్వహిస్తున్న దాసరి శ్రావణ్ కుమార్, అక్కడ ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లిం సోదరులు అంజన్న స్వామిని ఆప్యాయతగా ఆలింగణం చేసుకొని ఈద్ ముబారక్ అని శుభాకాంక్షలు తెలిపిన తీరు సమాజానికి మత సామరస్యం అంటే ఏమిటో చాటి చెప్పి అసలైన లౌకికవాదం, పరమత గౌరవం అంటే ఏమిటో చూపించారు. పండగ పర్వదినం అంటే పదిమంది ఆనందంగా ఉండటమే అని నిరూపించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మాహాత్మ జ్యోతిభా పూలేకు భారతరత్న ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అవునూరి లచ్చన్న, చాతరాజు రాజన్నలు ప్రభుత్వాలను కోరారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి ముందే బీసీ,



ఎస్సీ, ఎస్టీలకు సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాల కోసం పోరాడిన మహనీయుడన్నారు. బహుజన బిడ్డలకు, ఆదివాసీ, దళితులకు చదువు చెప్పి నాగరికులను చేశాడాన్నారు. సామాజిక రుగ్మతలను పారదోలితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పాడన్నారు. అంతకుముందు మండలంలోని రంగపేట, కొమ్ముగూడెంతో పలు గ్రామాల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ, తోటపల్లి మహేందర్, కలమడుగు నర్సయ్యా, తోటపల్లి సతీష్, బోలిశెట్టి రవి, కలమడుగు సిసింద్రీ, మూడవత్ వెంకటేష్, కొదిజుట్టు శ్యాం, చిప్పకుర్తి శ్రీవివాస్, మారం సతీష్, చొప్పదండి మనోహర్, పిల్లి నవీన్, బిరుదుల వెంకటేష్,దాసరి అర్జయ్య, అధ్యక్షులు మేకల దిలీప్, ఉపాధ్యక్షులు కొల్లూరివేణు, జనరల్ సెక్రెటరీ బెక్కం జై కృష్ణ, కోశాధికారి బిరుదుల రవి, బెక్కెం వెంకటేష్, సతీష్, జగన్, సృజన్, అరుణ్, అరుణ్, బాబు, ప్రసన్న బాబు, హరీష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం

### - డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు - కాంగ్రెస్ గూటికి చేరిన సోన్ మండల బీఆర్ఎస్ నాయకులు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ గాలికి నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. సోన్ మండలానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరవేయడంలో కార్యకర్తలు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీ తృతంలో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయఢంకా మోగించేలా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఎన్ఆర్ఐ రేగుల అనిల్ కుమార్ సహకారంతో రంజాన్ కిట్ల పంపిణీ



**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మంచిర్యాల జిల్లా స్వీడన్‌లో స్థిరపడ్డ బెల్లంపల్లి వాణికేతన్ పూర్వ విద్యార్థి రేగుల అనిల్ కుమార్ ఆర్థిక సహకారంతో లక్ష్మీపూర్,బజార్ ఏరియా, కాంట్రాక్టర్ బస్తి ,రాంనగర్,సుభాష్ నగర్ ప్రాంతాలలో పేదరికంలో జీవనం గడుపుతున్న 30 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ మహమ్మద్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఏఎస్సై తిరుపతి ముఖ్యఅతిథిగా మరియు ఉపాధ్యాయులు గుండారాపు చక్రపాణి, సింగారపు రమేష్, జిల్లేపల్లి వెంకటస్వామి,తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్ పాల్గొన్నారు. రంజాన్ కిట్లు స్వీకరించిన నిరుపేద 30 ముస్లిం కుటుంబాలు స్వీడన్‌లో ఉన్న రేగుల అనిల్ కుమార్ కుటుంబానికి కృతజ్ఞతలు,దీవెనలు తెలుపుతూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆ అల్లాని ప్రార్థించారు.

## మున్సిపల్ కార్యాలయంలో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్,**

అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు, నిరంతరం సమ సమాజ స్థాపనకు పరితపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని మందమర్రి పట్టణ పురపాలక సంఘం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషిచేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన బాంధవుడని, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సిబ్బంది బెక్కం ప్రసాద్, ఇచ్చినూరి రవీందర్, గోలే అశోక్, చక్రవర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యా కేంద్రాల ప్రారంభం

**లక్షెట్టిపేట్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గుల్లకోట గ్రామంలో వయోజన విద్యా కేంద్రాలను న్యూ లైఫ్ ప్రేయర్ సొసైటి నాయకులతో కలిసి జ్యోతి



ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిటరసీ ఇండియా ట్రస్ట్ చెన్నై వారి సహాయ సహకారాలతో 10వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు అడ్వకేట్ పాల్ సుధాకర్ మాట్లాడుతూ వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి మరియు నిరక్షరాస్యతను రూపుమాపి మహిళా సమాజాన్ని అక్షరాస్యత దిశగా నడిపించడం అభినందించే విషయం అన్నారు.జ్యోతిబాపూలే జన్మదినం రోజు వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ అధికారి స్వరూప రాణి మాట్లాడుతూ...జ్యోతిబాపూలే మొట్టమొదటిసారిగా వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరక్షరాస్యులు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న లిటరసీ ఇండియా ట్రస్ట్ చెన్నై వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బైరంలింగన్న,జె.ప్రభుదాస్,చరణ్, జాన్ మార్క్, సుస్మిత, శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పూరిత భావాన్ని పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటేందుకే రంజాన్ పండుగ



**వాంకిడి, ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ వేడుకలను గురువారం మండల కేంద్రంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం అంత కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించి ముస్లిం సోదరులు బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా ఈద్గా మైదానంలో మత గురువు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అతిథులను ఇంళ్లకు పిలిపించి విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్‌లో భారీగా బిఆర్ఎస్, బిజెపి నాయకుల చేరిక



**సోన్, ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్, కడ్తాల్, పాకెరా, మాదాపూర్, సంగంపేట్ తదితర గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలు గురువారం భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంజాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల కన్వీనర్ షేక్ మొహినుద్దీన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బి ఆర్ ఎస్ నాయకులు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులకు డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంఘం పేట్ మాజీ సర్పంచ్ మారి విలాస్, గంజాల్ మాజీ సర్పంచ్ సైరాబాను, కూచంపెల్లి బిఆర్ఎస్ నాయకుడు లింగన్న తదితరులు తమ తమ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 100 రోజులలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని, పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రాజ నరసింహారెడ్డి, బర్మా దాస్, శ్రీనివాస్ గౌడ్, లింగన్న, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**సారంగాపూర్ ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్‌లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా మండలకేంద్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లీం సోదరులు ఉదయాన్నే ఇద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని సారంగాపూర్ మండలంలోని ఆడేల్లి మాజిద్ ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు సేమ్యాల స్టాల్ ను ముస్లిం సోదరులు అడెల్లి గ్రామస్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిపులే జయంతివేడుక కలెక్టరేట్ సమావేశ మందిరంలో

**నిర్మల్ ,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్**

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిపులే జయంతిని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్బంగా జ్యోతిపులే చిత్రపటానికి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

